अब खण्डन की देशोन्नति में भूमिका पर विचार करते हैं। खण्डन करने से असत्य व अज्ञान का नाश होता है। देशोन्नति में असत्य व अज्ञान बाधक होते हैं, यह सर्वमान्य सिद्धान्त है। उदाहरण रूप में विचार कर सकते हैं कि यदि देश व समाज के सभी लोग असत्य भाषी अर्थात् झूठे और मिथ्याचारी हों तो क्या समाज व देश उन्नति कर सकते हैं? उसका एकमात्र उत्तर है कि नहीं कर सकते। सत्य सदा सर्वदा प्रशंसनीय और असत्य व अन्धविश्वास सर्वदा निन्दनीय होने से खण्डनीय हैं। देश में जितने अधिक मनुष्य सत्याचारी वा सदाचारी, चरित्रवान, देशभक्त, ईश्वरभक्त, जातिवाद, ऊंच–नीच, छोटे–बड़े की भावना से मुक्त होंगे वह समाज व देश उतना ही उन्नत होगा। यूरोप में उन्नति का कारण ही वहां अन्धविश्वासों की कमी व देशवासियों के आदर्श चरित्र हैं। वहां भ्रष्टाचार, असत्य व्यवहार, जन्मना जातिवाद, ऊंच–नीच, सामाजिक विषमता, मिथ्या ईश्वरोपासना, मिथ्या धार्मिक कर्मकाण्ड, व्रत व उपवास आदि न्यूनातिन्यून है जिससे वह प्रगति व उन्नति कर रहे हैं। हमारा सारा देश व विश्व के सभी देश अधिकांश रूप में यूरोप के वैज्ञानिकों के आभारी हैं जिनकी कष्पा व वैज्ञानिक अनुसंधानों के कारण हमें अपने दैनिक जीवन में उपयोग की वस्तुएं यथा विद्युत व इससे संचालित यन्त्र, कार, सुविधादायक भवन व आवास, टेलीफोन, कम्प्यूटर, रेल व वायुयान, अच्छी सड़के, रोगोपचार व शल्य क्रिया का ज्ञान आदि उपलब्ध हैं। यह सब सत्य की खोज व इससे प्राप्त देनें हैं। दूसरी ओर हमारा देश आज भी अज्ञान, अन्धविश्वास, असत्य, मिथ्याचारों व सामाजिक विषमताओं के झंझावतों में उलझा हुआ है जो हमें पतन, अवनति व गुलामी की ओर ले जा रहे हैं। आज इसी कारण कुछ लोग तो बड़े बड़े धन कुबेर बन गये हैं और दूसरी ओर न लोगों को पेट भर भोजन है, न चिकित्सा व्यवस्था है, न अच्छा आवास न अन्य सुविधायें हैं। हमारे अधिकांश देशवासियों का नरक से भी बुरा जीवन है और हम गर्व करते हैं कि हमारा देश सष्टि का धर्म, ज्ञान व विद्या का आदि स्रोत रहा है। यह पूर्ण सत्य होते हुए भी वर्तमान परिस्थितियों में हमें मिथ्या अभिमान से ग्रसित प्रदर्शित करता है। देश के मानव मानव में जमीन आसमान का अन्तर हमारी शासन प्रणाली की देन के साथ सबके लिए एक समान, निःशुल्क, वैदिक मूल्यों पर आधारित शिक्षा के न होने के कारण है। इसका उत्तरदायित्व भी किसी न किसी रूप में शासन प्रणाली को ही है जिसमें अनेक सुधारों की आवश्यकता है। अतः असत्य का खण्डन कर ही समस्याओं का निदान किया जा सकता है। असत्य के खण्डन से ही देश सबल, उन्नत व विकसित होगा। इस देश को उन्नत व विकसित उसी दिन कहा जायेगा जिस दिन सभी देशवासी वैदिक शिक्षा से शिक्षित होकर परस्पर एक दूसरे को मित्र, बन्धु व सबको एक परिवार के सदस्य अर्थात् 'वसुधैव कुटुम्बकम' की दषष्टि से देखेंगे और मानेंगे।

हम समझते हैं कि यह सिद्ध सत्य सिद्धान्त है कि असत्य के खण्डन और सत्य के मण्डन से ही व्यक्ति, समाज व देश का विकास व सर्वांगीण उन्नति सम्भव है और इसके विपरीत स्थिति हमें अवनति की ओर ले जाती है।

—मनमोहन कुमार आय

అసలు మహాత్ముడు

# 'ప్రభుత్వం వద్దంది... మానేద్దాం'

- ఎం.వి.ఆర్. శాస్త్రి

**1919 ఏప్రిల్ 13, సంవత్సరాది పండుగ రోజు. అమృత్‌సర్ ఊరి మధ్య జలియన్ వాలాబాగ్‌లో పెద్ద బహిరంగ సభ జరపనున్నట్టు ముందే ప్రకటించారు. అది బహిరంగ స్థలం. దాని చుట్టూ ఇళ్లు. లోపలికి వెళ్లేందుకు ఒకటే దారి. అది ఎంత ఇరుకు అంటే గుర్రపు బండి కూడా వెళ్లలేదు. అలాంటి చోట 20 వేల మంది స్త్రీలు, పురుషులు, పిల్లలు కిక్కిరిసి ఉన్నప్పుడు జనరల్ డయ్యర్ ప్రవేశించాడు. అతడి వెంట నూరు మంది భారతీయ సిపాయిలు, యాభై మంది బ్రిటిషు సైనికులు. వచ్చీ రావడమే వారిని బారులు తీర్చి 'ఫైర్' అన్నాడు.**

అక్కణ్నుంచి వెళ్లిపొమ్మని జనాన్ని ఆజ్ఞాపించాకే ఫైరింగు చేయించానని దరిమిలా హంటర్ కమిషన్‌కు డయ్యర్ చెప్పుకున్నాడు. చెదిరిపొమ్మని ఆర్డరు వేసిన రెండు మూడు నిమిషాలకే ఫైర్ చేశామని అతడే ఒప్పుకున్నాడు. ఇరుకు దారి నుంచి 20 వేల మంది 2,3 నిమిషాలలో నిష్క్రమించ గలగటం అసంభవం.

మొత్తం 1600 రౌండ్లు కాల్చాక ఫైరింగు ఆపారు. అప్పుడైనా ఎందుకు ఆపారంటే మందుగుండు సామగ్రి అయిపోయింది కనుక. 'కావలసిన అమ్యూనిషన్ ఉంటే ఇంకా ఎక్కువసేపు కాలుస్తూనే ఉండేవాల్లం. అసలు ఒక సాయుధ శతఘ్ని శకటాన్ని కూడా తీసుకువెళ్లాం. దారి ఇరుకు కనుక దాన్ని లోపలికి తీసుకువెళ్లలేదు. అది ఉంటే దాని తోనూ ఫైరింగ్ చేయించేవాడిని' అని హంటర్ కమిషన్‌కు ఘనంగా చెప్పాడు డయ్యర్. భయోత్పాతంతో జనాన్ని హడలగొట్టటానికే ఇదంతా చేశారా ్నతీ కమిటీ వారు అడిగితే అతడు ఇలా బదులిచ్చాడు.

"No, it was not, It was a horrible duty I had to perform. I think it was



merciful thing. I thought that I should shoot well and shoot strong, so that I, or anybody else should not have to shoot again. I think it is quie possible I could have dispersed the croud wihout firing, but htey would have come back again and laughed, and I should have made what I consider to be a fool of myself.

(కాదు. నేను ఘోరమైన డ్యూటీ చేయవలసి వచ్చింది. అది దయతో చేసిందేనని నేను అనుకుంటాను. నేను బాగా, బలంగా షూట్ చేయాలని అనుకున్నాను. ఎంత బాగా అంటే నాకు గాని, ఇంకొకరికి గాని షూట్ చేయాల్సిన అవసరం మళ్లీ రాకూడనంత. ఫైరింగు లేకుండా గుంపును చెదరగొట్టగలిగేవాడినే. కాని వాళ్లు మళ్లీ తిరిగొచ్చి నవ్వేవాళ్లు. నేను ఫూల్ అయ్యేవాడిని.)

సైనికులు ఎత్తు మీద ఉండి పల్లంలోతీ జన సమూహం మీద దగ్గరి నుంచి గురిపెట్టి వరసగా కాల్చారు. గవర్నమెంటు కథనం ప్రకారమే కాల్పుల్లో నాలుగు వందల మంది మరణించారు. రెండు వేల మంది వరకూ గాయపడ్డారు. చనిపోయిన వాళ్లు, చావు బతుకుల్లో గిలగిలలాడుతున్న వాళ్లు గుక్కెడు మంచినీళ్లు కాని, వైద్య సహాయం కాని అందే దిక్కులేక ఆ రాత్రంతా అక్కడే అలాగే పడి ఉన్నారు. కనిపిస్తే కాల్చేస్తామని బెదిరించడంతో కర్ఫ్యూను ధిక్కరించి అడుగు బయటవేసే ధైర్యం లేక బంధుమిత్రులు గుండెలవిసేలా ఏడుస్తూ ఆ రాత్రంతా ఇళ్లలోనే ఉండిపోయారు.

జనరల్ డయ్యర్ ప్రజలకు క్రూరమైన శిక్షలు వేశాడు. అమృత్‌సర్‌కి నీటి సరఫరా, విద్యుత్ సరఫరా ఆపించాడు. మిషనరీ లేడీ డాక్టరు మీద లోగడ ఎవరో ఆకతాయిలు దాడి చేసిన వీధిలో ఉండేవాళ్లు, అటుకేసి వెళ్లగోరేవారు ఎవరైనా నేల మీద పాకుతూనే వెళ్లాలని ఆర్డరు వేశాడు. వీధుల్లో ఎక్కడా ఇద్దరికి మించి కలిసి వెళ్లగూడదు. బైసికిళ్లు, బండ్లు అన్నీ సర్కారు వారికి ఒప్పగించాలి. మార్షల్ లా కింద సాక్ష్యాలూ, రుజువులతో నిమిత్తం లేకుండా ఎవరిని పడితే వారిని పట్టుకుని ఇష్టానుసారం శిక్షించారు. 51 మందికి ఉరిశిక్ష వేశారు. 160 మందిని దీర్ఘకాలం జైలుకు పంపారు.

పంజాబ్ దురంతం అమృత్‌సర్‌కే పరిమితం కాలేదు. లాహోర్, గుజరన్‌వాలా, కసూర్ తదితర ప్రాంతాల్లోనూ మహా ఘోరాలు జరిగాయి. లాహోర్‌లో రాత్రి 8 తరవాత ఎవరైనా వీధుల్లో కనిపిస్తే కాల్చేసేవారు. లేదా కొరడాలతో చావబాదే వారు. ఒ పెద్దాయన రాత్రి వేళ ఇంటి పక్క సందులో ఆవుకు మేత వేస్తుంటే పట్టుకుని కర్ఫ్యూను ధిక్కరించిన అపరాధానికి చితకబాదారు. దుకాణాలను ఎవరూ

**లెఫ్టినెంట్ డోడ్కిన్స్ అనే వాడికి విమానం మీంచి చూస్తే ఒక చోట ఇరవై మంది ఉన్న గుంపు కనిపించింది. వారందరూ పొలాల్లో పని చేసుకుంటు న్నారు. అయినా గుంపు గుంపే కనక అతి దగ్గరగా వెళ్లి అంత మందినీ మిషన్ గన్‌తో కాల్చాడు. పెళ్లి బృందాల మీద, స్మశానానికి వెళుతున్న గుంపుల మీద కూడా ఇలాగే గుళ్లవర్షం కురిపించాడు.**

మూయడానికి వీల్లేదని నిర్బంధించారు. మాట వినని వారిని కాల్చేశారు. వారి దుకాణాలను లూటీ చేయించారు.

లాహోర్‌లో విద్యావంతుల మీద.. టీచర్లు, ప్లీడర్లు వంటి ఉన్నత వృత్తుల వారి మీద కల్నల్ జాన్సన్ గురిపెట్టాడు. రాజకీయ ఆందోళనకారులు ఎక్కువగా ఈ వర్గాల నుంచే తయారవుతున్నారని అతడికి కోపం. మార్షల్‌లా నోటీసులను ఎక్కువగా అలాంటి పెద్ద మనుషుల గోడల మీదే అంటించేవారు. వాటిని జాగ్రత్తగా చూడాల్సిన బాధ్యత ఇంటి వారిదే అన్నారు. దారిన పోయేవారెవరైనా ఆ నోటీసును కాస్త చెడిపినా, చించినా ఇంట్లోని వారి వీపులు చిట్లాయే !

దెబ్బల భయానికి పగలంతా పనులు మానుకుని ఇంట్లోని వారు వంతులు వేసుకుని గోడ కాపలా కాయగలరు. కాని రాత్రివేళ ఎలా? 8 గంటల తరవాత కాలు బయటపెట్టటానికే వీల్లేదాయె. తమను సతాయించటం కోసం పోలీసు వాడే వచ్చి నోటీసును కాస్త ఖరాబు చేసినా కొరడా దెబ్బలు తప్పవు. సరే, నిద్ర మానుకుని రాత్రంతా కాపలా కాయటానికి పని వారిని పెడతాము. వారికి గుమ్మం దాటేందుకు అనుమతి ఇవ్వండి అని పెద్ద మనుషులు వేడుకున్నారు. పనివాళ్లకు ఇవ్వం; కావాలంటే ఇంటి యజమానికి మాత్రం పర్మిషను ఇస్తాం. ఇంటి ముందు నిలువు జీతం ఉండి మీ గోడమీది నోటీసును మీరే కాపలా కాసుకోండి – అన్నారు అధికారులు. ఒక కాలేజి గోడ మీది నోటీసు చిరిగిన నేరానికి ప్రిన్సిపాల్‌తో సహా ఉపాధ్యాయ సిబ్బంది అందరినీ అరెస్టు చేసి మిలిటరీ ఎస్కార్టుతో లాక్కపోయి మూడు రోజులు నిర్బంధించి నరకం చూపించారు.

16–20 ఏళ్ల కుర్రవాళ్ల మీద తెల్ల సర్కారు ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. యూనివర్సిటీ టౌను కాబట్టి లాహోర్‌లో చాలా కాలేజిలు ఉన్నాయి. వాటిలో చదివే విద్యార్థులందరూ రోజుకు నాలుగుసార్లు మార్షల్ లా అధికారుల వద్ద హాజరు వేయించుకోవాలి. వారుండేది నాలుగైదు మైళ్ల దూరంలో. సైకిలు మీద వెళదామంటే ఊళ్లోని సైకిళ్లు, ఇతర వాహనాలు అన్నిటినీ ఏనాడో గుంజేసుకున్నారు. కాలి నడకే గతి. అది ఏప్రిల్ నెల. రోళ్లు పగిలే ఎండ. నీడలోనే 108 డిగ్రీల ఫారన్‌హీట్ ఉష్ణోగ్రత ఉండే సమయాన మండుటెండలో ఈ పిల్లలు రోజూ ఇరవై మైళ్లు నడవాలి. చాలామంది వడదెబ్బకు దారిలోనే సొమ్మసిల్లేవారు. స్పృహ తప్పినా గైర్హాజరీకి శిక్ష తప్పదు.

గుజరన్‌వాలాలో కల్నల్ ఓబ్రియన్ నిర్వాకం ఇంకా ఘోరం. అతడు విమానాల నుంచి మలియక జనం మీద ఏకంగా బాంబులే వేయించాడు. కనపడ్డ వారినల్లా మిషన్ గన్లతో కాల్పించాడు. ఓసారి జన సమూహాల మీద తక్కువ ఎత్తు విమాన నుంచి గురి చూసి బాంబులు విసిరి, 255 రౌండ్లు మిషన్ గన్లతో వరసగా ఫైర్ చేయించాడు. ఎన్ని వందల ప్రాణాలు పోయి ఉంటాయో ఊహించవచ్చు. బ్రిటిషు సర్కారు చెప్పిన లెక్క మాత్రం తొమ్మిది మందే చనిపోయారని ! ఇంకో 16గురు గాయపడ్డారని!

గుంపు కనపడితే కాల్చెయ్యమని పైవాళ్లు ఆర్డరు వేశారు. లెఫ్టినెంట్ డోడ్కిన్స్ అనే వాడికి విమానం మీంచి చూస్తే ఒకచోట ఇరవై మంది ఉన్న గుంపు కనిపించింది. వారందరూ పొలాల్లో పి చేసుకుంటున్నవారు. అయినా గుంపు గుంపే కనక అతి దగ్గరగా వెళ్లి అంత మందినీ మిషన్ గన్‌తో కాల్చాడు. పెళ్లి బృందాల మీద, స్మశానానికి వెళుతున్న గుంపుల మీద కూడా ఇలాగే గుళ్లవర్షం కురిపించాడు.

మేజర్ కార్బీ అనే ఇంకో సైన్యాధికారి ఇచ్చిన సాక్ష్యాన్ని హంటర్ కమిషన్ ఇలా రికార్డు చేసింది.

"The crowd was running away and he fired to disperse them. As the crowd dispersed, he fired the machine gun into the village itself. He could make no discrimination between the innocent and the guilty. He was at a height of 200 feet an could see perfectly what he was doing. His object was not accomplished by the gropping of bombs alone. By killing a few he thought he would prevent the people from collecting again. After that he went over he city, dropping bombs, and fired ar people who were trying to get away.'

**మరి కళ్ల ముందే ఇన్నిన్ని ఘోరాలు జరుగుతుంటే జాతీయ మహా సంస్థ అని చెప్పుకునే కాంగ్రెసు ఏమి చేసింది? ఎక్కడినుంచో వచ్చి, కుట్రలూ కూహకాలతో దుర్మార్గంగా దేశాన్ని ఆక్రమించిన తెల్ల రాకాసులు ఏ పాపమెరుగని అమాయక ప్రజలను నిష్కారణంగా ఊచకోత కోసి, ఇన్నిన్ని అవమానాలకు గురిచేసి ఇంతలా కాల్చుకు తింటూంటే ఆ ప్రజలు దేవుడిలా కొలిచే మహాత్ముడు ఎలా స్పందించాడు?**

(పరుగులిడుతున్న జనాల మీద అతడు ఫైర్ చేశాడు. గుంపు చెదిరిపోసాగాక ఊరి మీద మిషన్ గన్‌తో కాల్పులు జరిపాడు. ఎవరు దోషులు ఎవరు అమాయకులు అన్న విచక్షణ అతడికి లేదు. 200 అడుగుల ఎత్తు మీద నుంచి తాను ఏమి చేస్తున్నదీ అతడికి బాగా తెలుసు. బాంబులు కిందికి జార్చడంతోటే అతడి ధ్యేయం నెరవేర లేదు. కొంతమందిని చంపడం ద్వారా జనం మళ్లీ గుమికూడకుండా చేయగలనని అతడు తలచాడు. దాని తరవాత అతడు నగరం మీదికి వెళ్లి బాంబులు వేశాడు. పారిపోవాలని చూసిన జనం మీద కాల్పులు జరిపాడు.)

(బ్రిటిషు ఆఫీసర్లు ఎదురుపడ్డప్పుడు భారతీయులు వాహనం దిగి, చేతిలో గొడుగు ఉంటే దాన్ని మడిచి వినమ్రంగా సెల్యూట్ చేయాలని గుజరన్‌వాలాలో కల్నల్ ఓబ్రియన్ ఆర్డరు! అలా చేయని వారికి కొరడా దెబ్బలు, ఫైను, జైలు! విచారణ అనేది లేకుండా వారాల తరబడి పౌరులను నిష్కారణంగా నిర్బంధంలో ఉంచడం చాలా మామూలు. ఓసారి పుర ప్రముఖులు చాలామందిని ఇళ్లలో నుంచి ఉన్న పళాన లాక్కొచ్చి, ఒంటి మీద సరైన దుస్తులు, కాళ్లకు చెప్పులు లేకుండా చేతులకు సంకెళ్లు వేసి మండుటెండలో మైళ్ల దూరం నడిపించి లాహోర్ రైలు ఎక్కించారు. గుక్కెడు నీళ్లు పోయకుండా, కాలకృత్యాలకూ వెళ్లనీయకుండా ఇరుకు గదిలో అంత మందినీ 48 గంటలపాటు నిర్బంధించారు.

… …. …. ….

ఇదంతా వింటూంటే ఏమనిపిస్తుంది? మన దేశంలో, మన ప్రజలను విదేశీ

పాలకులు ఇంత రాక్షసంగా హింసించి, ఇన్ని ఘోరాలు చేశారా అని ఎవరికైనా రక్తని మరగదా?

మన సభ్య ప్రపంచంలో, అదీ 20వ శతాబ్దంలో, నాగరికతకు, సంస్కారానికి కేరాఫ్ అడ్రసు అని చెపుపకునే తెల్లతోలు పాలకులు నిజంగా ఇంత దారుణాలకు ఓడిగట్టారా అని న్మమ్మశక్యమా? సందేహం అక్కర్లేదు. ఎవరో గిట్టనివారు బాధ్యతా రహితంగా పుట్టించిన కబుర్లు కావు. జాతీయోద్యమాన్ని నడిపించింది అందరూ అనుకునే భారత జాతీయ కాంగ్రెసు అధికారిక చరిత్ర గ్రంథం The History of the Congress గ్రంథం 278–289 పేజీల్లో **భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు** ప్రభుత్వ రికార్డుల ఆధారంతో ఏకరవు పెట్టిన వివరాలివి.

మరి కళ్ల ముందే ఇన్నిన్ని ఘోరాలు జరుగుతుంటే జాతీయ మహా సంస్థ అని చెప్పుకునే కాంగ్రెసు ఏమి చేసింది? ఎక్కడినుంచో వచ్చి, కుట్రలూ కూహకాలతో దుర్మార్గంగా దేశాన్ని ఆక్రమించిన తెల్ల రాకాసులు ఏ పాపమెరుగని అమాయక ప్రజలను నిష్కారణంగా ఊచకోత కోసి, ఇన్నిన్ని అవమానాలకు గురిచేసి ఇంతలా కాల్చుకు తింటూంటే ఆ ప్రజలు దేవుడిలా కొలిచే మహాత్ముడు ఎలా స్పందించాడు? ప్రజాకంటక దుష్ట ప్రభుత్వం మీద తన సత్యాగ్రహ వజ్రాయుధాన్ని ఝళిపించాడా? జాతికి జరిగిన దారుణ అన్యాయానికి ప్రతిక్రియగా, ప్రజలను సమీకరించి మహోద్యమమేదైనా నడిపాడా? రౌలత్ చట్టాలకు వ్యతిరేకంగా అప్పటికే నడుస్తున్న సత్యాగ్రహ ధర్మ పోరాటాన్ని ఇంకా ముమ్మరం చేశాడా?

లేదు. ఇదేదీ చేయకపోగా బంగారం లాంటి ఉద్యమాన్ని తన చేతులతో తానే నిలువునా చంపేశాడు. ఆ కాలాన పంజాబ్ చుట్టూ మార్షల్‌లా ఇనుప తెర ఉన్నందున, వార్తా ప్రసారాల మీద, వ్యక్తుల కదలికల మీద, కమ్యూనికేషన్ల మీద కరకు ఆంక్షలు పెట్టినందున యథార్థంగా అక్కడ జరిగిందేమిటో వెంటనే మహాత్ముడికి తెలియకపోయి ఉండవచ్చని సందేహ లాభం ఇద్దామా? 1919 ఏప్రిల్ 13న జలియన్‌వాలా బాగ్‌లో జరిగిన ఘోర దురంతం వివరాలు ఆ మరునాడే సత్యాగ్రహ ఉద్యమాన్ని జన్ మీద నెపం పెట్టి ఉపసంహరించే సమయానికి ఆయన దృష్టికి వచ్చి వీండకపోవచ్చు. కాని తరవాత మెల్లిగా అయినా గుండెలు పిండే వాస్తవాలన్నీ బయటపడ్డాయి కదా? జలియన్ వాలాబాగ్‌లో వేల మందిని పిట్టల్లా కాల్చి చంపిన దురా గతానికి యావత్ప్రపంచం నివ్వెర పోయింది కదా? ఆ తరవాతైనా ప్రజల పట్ల నైతిక బాధ్యత గుర్తెరిగి, ప్రజల మీద యుద్ధం ప్రకటించిన పరాయి ప్రభుత్వాన్ని దృఢంగా, నిర్మొగమాటంగా ఎదుర్కొని, ప్రజల పక్షాన నిలిచేందుకు ఆయన చిటికెన వేలును కదిలించాడా?

డయ్యర్ దయ్యం వేల మందిని బలిగొని నాలుగో నెల నడుస్తూండగా 1919 జులై 21న గాంధి మహాత్ముడు ఒక గొప్ప ప్రకటన చేశాడు. ఏమనంటే–

*‘బొంబయి గవర్నరు గారి ద్వారా భారత ప్రభుత్వం నాకు తీవ్రమైన వార్నింగు చేసింది. గవర్నరుగారు నన్ను తన దగ్గరికి పిలిపించి మరీ చెప్పారు. శాసనోల్లంఘనను తిరిగి ప్రార్భిస్తే ప్రజా భోద్రతపై పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయన్నది ప్రభుత్వ హెచ్చరిక. నేను లోతుగా ఆలోచించిన మీదటట ఈ వార్నింగులు పురస్కరించుకుని ప్రస్తుతానికి పౌర ప్రతిఘటనను పునః ప్రారంభించరాదని నిర్ణయించాను. పౌర ప్రతిఘటన మళ్లీ మొదలెట్టటానికి సమయం ఆసన్నమైందని చాలా మంది సత్యాగ్రహులలాగే నేను కూడా నిశ్చయించి ఘనత వహించిన వైస్రాయి గారికి సవినయంగా ఒక లేఖ రాశాను. ఆ విధంగా సత్యాగ్రహం తిరిగి చేపట్టాలన్న నా తలంపును తెలియపరుస్తూ వారికి కొన్ని అభ్యర్థనలు చేశాను. రౌలత్ శాసనాన్ని ఉపసంహరించాలని, పంజాబ్ కల్లోలాల విచారణకు నిష్పాక్షికమైన గట్టి కమిటీని త్వరలో వేయాలని, అన్యాయంగా జైలుశిక్ష విధించిన బాబూ కాళీనాథ్ రాయ్‌ని విడిచిపెట్టాలని అందులో కోరాను. రాయ్ కేసులో తీనిర్ణయానికి భారత స్మారుకు ధన్యవాదాలు తెలపాలి. దానివల్ల రాయ్‌గారికి పూర్తి న్యాయం జరగకపోయినా, శిక్షా కాలాన్ని గణనీయంగా తగ్గించారు. న్యాయానికి అదే పెద్ద కొలమానం. నేను అడిగిన ప్రకార కమిటీనీ నియమించే పనిలో ఉన్నట్టు కూడా నాకు హామీ ఇవ్వబడింది.*

"With these indications of goodwill, it would be unwise on my part not to listen to the warning given by the Government. A civil resister never seeks to embarass the Government I feel that I shall better serve the country and the Government and those Punjabi leaders who, in my opinion, have been so unjustly convicted and so cruelly sentenced, by the suspension of civil resistance, for the time being"

*(ఈ సుహృద్భావ సంకేతాల తరవాత కూడా ప్రభుత్వం చేసిన హెచ్చరికను నేను ఆలకించక పోవటం అవివేకం. ప్రభుత్వాన్ని ఇబ్బందిలో పెట్టాలని సత్యాగ్రహి ఎప్పుడూ కోరుకోడు. ప్రస్తుతానికి పౌర ప్రతిఘటనను నిలుపు చేయటం ద్వారా దేశాన్ని, ప్రభుత్వాన్ని, అన్యాయంగా నేరం మోపబడి, క్రూరమైన శిక్షలకు గురి అయిన పంజాబీ నాయకులను నేను ఇంకా బాగా సేవించగలను.)*

**[*The History of the Congress,* B.Sitaramayya,** pp.294-295**]**

చెదురుమదురు అల్లర్లను వంకగా చూపి, సత్యాగ్రహ ఉద్యమాన్ని మహాత్ముడు 1919 ఏప్రిల్ 14న అహమ్మదాబాద్ తదితర ప్రాంతాల్లో అర్ధాంతరంగా ఆపు చేయడాన్ని నిరసించి శ్రద్ధానంద స్వామి సత్యాగ్రహ సభకు రాజీనామా చేసినప్పుడు చాలామంది పెద్దలు అయన తొందర పడ్డాడన్నారు. సత్యాగ్రహ బ్రహ్మాస్త్రాన్ని ఆచితూచి బహు జాగ్రత్తగా ఉపయోగించాలన్న తలంపుతో అన్నీ తెలిసిన అంతటి మహాత్ముడు బాగా ఆలోచింతీ చేసిన నిర్ణయాన్ని తప్పుపడితే ఎలా? మామూలు రాజకీయ ప్రమాణాలతో అందరు నాయకుల్లాగే ఆయననీ తూకం వేయటం తప్పు. బ్రిటిష్ మహా సామ్రాజ్యంతో తలపడటానికి తపశ్శక్తితో ఆయన కనుకొన్న సత్యాగ్రహ దివ్యాయుధాన్ని ఆయన ఏ విధంగా ప్రయోగించబోతున్నాడో, ఎలా పోరాడబోతున్నాడో వేచి చూడకుండా ముందే నిర్ణయాలకు రావటం మంచిది కాదు – అని

మహానేతలెందరో మందలించారు.

తరవాత జరిగిందేమిటి?

మహాత్ముడీ కాడికింద పారేసినా తెల్లదొరతనం మిన్నకుండలేదు. ప్రజలమీద పగబట్టినట్టు పంజాబ్‌లో ఘోర కిరాతకాలకు పాల్పడింది. రాజకీయాల జోలికి పోకుండా చట్టానికి లోబడి ప్రశాంతంగా తమ బతుకు బతుకుతున్న లక్షల జనాన్ని, వారు గౌరవించే పెద్ద మనుషులను అమానుషంగా హింసించింది. ప్రపంచ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో చెలరేగిన జలియన్ వాలాబాగ్ ఘోర కలికి సభ్య సమాజానికి క్షమాపణ చెప్పి, నరరూప రాక్షసుడు డయ్యర్‌ని శిక్షించవలసింది పోయి... 'నువ్వు చేసింది కరెక్టు..' అంటూ పంజాబ్ గవర్నర్ అదే ముష్కరుడిని మెచ్చుకుంటూ టెలిగ్రాం ఇచ్చాడు. దీన్నిబట్టే జరిగింది ఏదో ఒక అధికారి క్షణికోన్మాద్‌లో చేసిన పాపం కాదనీ, బ్రిటిష్ సామ్రాజ్యమే బుద్ధిపూర్వకంగా వెనక ఉండి నడిపించిన సామూహిక నరమేధమనీ అమాయకులకు సైతం అర్థమవుతుంది.

ఇక ఆగటానికి వీల్లేదు. పౌర ప్రతిఘటనను దేశమంతటా మళ్లీ సాగించాల్సిందే అని అంతో ఇంతో దేశభక్తి, చిత్తశుద్ధి ఉన్న ప్రతి ఒక్కరూ అనుకున్నారు. గాంధి గారికీ అలాగే అనిపించిందట. వెంటనే తన అమోఘ నిర్ణయాన్ని వైస్రాయి దొర వారికి తెలియపరిచారు. అలా చేస్తే ప్రజా భద్రతకు ప్రమాదం అని ఆ ప్రభువు గవర్నరు చేత వార్నింగు ఇప్పించావీ. ప్రభుత్వమే వద్దని వార్నింగు ఇచ్చినప్పుడు వారి మాటను కాదని మనం ముందుకెళితే ఏమి బాగుంటుంది? ప్రభుత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మనం ఇబ్బంది పెట్టకూడదు కాబట్టి తలపెట్టిన ఉద్యమాన్ని మొదలెట్టకుండానే ఆపేస్తున్నాని మహాత్ముడు వారి నీతిబద్ధ సత్య ప్రకటన పైన చదివారు కదా?

ఇదేమి దౌర్బల్యం? సమయం వచ్చునప్పుడుప్రజల పక్షాన పోరాడటానికి కాక పోతే జాతీయ కాంగ్రెసు ఉన్నదెందుకు? జనాన్నీ కాల్చుకుతినే దుష్ట ప్రభుత్వంతో తలపడటానికి అదే ప్రభుత్వ అనుమతి ఎందుకు? సర్కారు వద్దన్నదని మానేస్తే.. ప్రభుత్వాన్ని ఎట్టి పరిస్థితిలోనూ ఇబ్బంది పెట్టరాదని చేతులు కట్టేసుకుంటే దేశం ఏమి కావాలి? సర్కారుకు అతివిధేయులుగా మనల్ని మనం ఎందుకు దిగజార్చుకోవాలి? అని మహాత్ముడిని ఏ మహానేతా నిగ్గదీయలేదు. కౌరవ సభలో వికర్ణుడిలా ధర్మానికి కట్టుబడి నిర్భయంగా గళమెత్తినవాడీ. ఆ తరవాత కూడా కాంగ్రెసులో ఉండే పోరాడినవాడు ఒకే ఒక్కడు: స్వామి శ్రద్ధానంద.

**అసలు మహాత్ముడు**

ఈ శీర్షికలోని వ్యాసాలు చదువుతుంటే ఒళ్లు పులకిస్తోంది. మన స్వాతంత్ర్య సమరానికి గాంధీజీనే ప్రారంభకుడు అనుకునేవాళ్లం. కానీ విదేశీ పాలనకు వ్యతిరేకంగా దేశమంతటా వేలాదిమంది పోరాడుతూంటే గాంధీజీ దక్షిణ ఆఫ్రికాలో బ్రిటిష్ ప్రభువుల ముందు అతి విధేయతతో ఉన్నాడని తెలిసి ఆశ్చర్యపోయాం. గాంధీజీని వ్యతిరేకించింది గాడ్సే ఒక్కడే అనుకునే వాళ్లం. చాలామంది ప్రముఖులు వ్యతిరేకించారని తెలుసుకున్నాం.

–శుభ (కాకినాడ)

## आर्य समाज गोशामहल ने पौधों को लगाया





**ఆర్యసమాజ్ ప్రాంగణంలో శ్రావణ ఉపాకర్మ మహాయజ్ఞం**

**थश्रावणी उपाकर्म पर्व आर्य समाज नारायणपेट, जि. महबूबनगर**





### స్వాతంత్ర్యోద్యమంలో

# ఆర్యసమాజ్‌ది కీలకపాత్ర

### ఆంధ్రభూమి సంపాదకులు ఎంవిఆర్ శాస్త్రి



సికిందరాబాద్‌లో ఆర్యసమాజ్ నిర్వహించిన 'శ్రావణి ఉపాకర్మ పర్వం' కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఆంధ్రభూమి సంపాదకులు ఎంవిఆర్ శాస్త్రి

హైదరాబాద్, ఆగస్టుట 29: జాతీ పోరాటశక్తిగా గర్వించదగిన చరిత్ర గలిగిన ఆర్యసమాజ్ సంస్థ ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని 'ఆంధ్రభూమి' సంపాదకులు ఎంవిఆర్ శాస్త్రి పేర్కొన్నారు. నేడు భారతదేశానికి ఆర్యసమాజ్ దారి చూపించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. శనివారం ఆర్యప్రతినిధి సభ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ శాఖల ఆధ్వర్యంలో జంటనగరాల ఆర్యసమాజాలు 'సామూహిక శ్రావణి ఉపాకర్మ పర్వం', ఆర్యసత్యాగ్రహ బలిదాన దినోత్సవ కార్యక్రమాన్ని సికినిదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 'అసలు మహాత్ముడు' పుస్తక రచయిత, ఆంధ్రభూమి సంపాదకులు ఎంవిఆర్ శాస్త్రిని కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయతోపాటు ఆర్య సమాజ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో శాస్త్రి మాట్లాడుతూ చరిత్ర గురించి, స్వాతంత్ర్య పోరాటం గురించి నేటికీ ఎన్నో భ్రమలు ఉన్నాయని అన్నారు.

గాంధీజీ అడుగుపెట్టి సత్యాగ్రహ సమరం ప్రారంభించేంతవరకూ జాతీయోద్యమం పుంజుకోలేదన్న అభిప్రాయం తప్పని, 1857 తిరుగుబాటు తీఫలమై, తెల్ల వారి రాక్షసత్వానికి పట్టపగ్గాలు లేనిస్థితిలో, 1880లో స్వామి దయానంద సరస్వతి ఆరంభించిన గోరక్షణ ఉద్యమం 14 ఏళ్ల పాటు నిరాఘాటంగా సాగి జాతీయశక్తులను గొప్పగా కదిలించి, బ్రిటిష సర్కారుకు హడలు పుట్టించిందని అన్నారు. హిందువులకు ప్రాథమిక హక్కులను సైతం నిరాకరించిన నిజాం నియంతృత్వానికి వ్యతిరేకంగా నైజాం సంస్థానంలో 1894 నుంచే వీరోచితంగా పోరాడిన ఘనచరిత్ర ఆర్యసమాజ్‌కుందని అన్నారు. అహింసాత్మకంగా, నియమబద్ధంగా 1938లో ఆర్యసమాజ్ షోలాపూర్ కేంద్రంగా సాగించిన చరిత్రాత్మక సత్యాగ్రహంలో వేలమంది చెరసాలల పాలయ్యారని, మొక్కవోని దీక్షతో పోరాడి, అనుకున్నది సాధించాని అన్నారు ఈ సత్యాగ్రహానికి గాంధీ మహాత్ముడు అండగా నిలవకపోగా, నిజాం ఏజంటుగా వ్యవహరించి, ఆర్యసమాజ్ మీద అభాండాలు వేయడం దురదృష్టకరమని అన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ సాంఘిక దురాచారాలను రూపుమాపుతూ సమాజహితం కోసం ఆర్యసమాజ్ సంస్థ కృషి చేస్తోందని అన్నారు. కులమతాలకు అతీతంగా జరుపుకునే కార్యక్రమం రక్షాబంధన్ అని అన్నారు. ప్రముఖ పాత్రికేయుడు పొత్తూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైదిక సంస్కృతి, విలువలకోసం స్పష్టంగా మాట్లాడుతున్న, రాసుతన్న ఏకైక వ్యక్తి తెలుగనాట ఎంవిఆర్ శాస్త్రి మాత్రమేనని కొనియాడారు. ఆర్సమాజ్ ప్రజలకు వేదాన్ని బోధిస్తుందని,





శ్రావణ ఉపాకర్మ యజ్ఞం సందర్భంగా పాల్గొన్న శ్రీ యం.వి.ఆర్. శాస్త్రి, పొత్తూరి వెంకటేశ్వర రావు మరియు కేంద్ర మంత్రి శ్రీ బండారు దత్తాత్రేయ గార్లను సన్మానిస్తున్న దృశ్యాలు.









సికింద్రాబాద్‌లో జరిగిన జంటనగరాల ఆర్యసమాజాల సామూహిక శ్రావణ ఉపాకర్మ పర్వం సందర్భంగా నిర్వహించిన యజ్ఞ కార్యక్రమంలో ఆంధ్రభూమి సంపాదకులు ఎంవిఆర్ శాస్త్రి. అనంతరం సభలో ప్రసంగిస్తున్న కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, హాజరైన ప్రజలు.

వేదం తెలుసుకోవడం ద్వారా సమస్యలు తొలగిపోతాయని అన్నారు. దేశాన్ని ముస్లిం రాజులు పరిపాలిస్తున్న రోజుల్లో హిందూదేశాన్ని ఇస్లామిక్ దేశంగా రూపొందించడానికి జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టడానికి దేశంలో ఆర్యసమాజ్ ఆవిర్భవించిందని ఆర్య ప్రతినిధి సభ ప్రధాన్ విఠల్‌రావు ఆర్య తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఆర్యసమాజ్ ప్రధాన కార్యదర్శి హరికిషన్ వేద, సికిందరాబాద్ శాఖ అధ్యక్షుడు మామిడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మరిపల్లి పండరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వసుధ, అరవింద్‌శాస్త్రి ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించారు.



రీఆర్.పి.రోడ్ సికింద్రాబాద్ ఆర్యసమాజ్ విద్యాలయ ప్రాంగణంలో శ్రావణ ఉపాకర్మ మహాయజ్ఞం నిర్వహిస్తున్న ఆచార్యా వసుధా అరవింద శాస్త్రి గార్లు.



యజ్ఞంలో హాజరైన జనం.

# యజ్ఞంలో పాల్గొన్న దత్తాత్రేయ
# ఆర్యసమాజ్ ప్రతినిధులు కేంద్ర మంత్రి దత్తాత్రేయ



బన్సీలాల్‌పేట్ : ధర్మ పరిరక్షణ ద్వారా సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కేంద్ర కార్మికశాఖ మంత్రి బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. ఆర్పీ రోడ్డు ఆర& సమాజ్ ఆధ్వర్యంలో శనివారం సికింద్రాబాద్ హిందీ విద్యాలయ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సామూహిక యజ్ఞోపవీత ధారణ, బలిదాన దినోత్స కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ.. ధర్మం నశిస్తే సమాజానికి ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా ముందుకు వచ్చి కృషి చేయాలని కోరారు. సమాజ పురోభివృద్ధికి ఆర్య సమాజ్ చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన అన్నారు. ఆర్య ప్రతినిధి సభ ప్రధాన్ విఠల్‌రావు ఆర్య మాట్లాడుతూ.. ఆర్య సమాజ్ నిర్మాణాత్మకమైన కార్యక్రమాలతో సమాజ ప్రగతికి కృతనిశ్చయంతో పనిచేస్తోందన్నారు. ఆంధ్రభూమి దినపత్రిక ఎడిటర్ ఎంవీఆర్ శాస్త్రి స్వామి శ్రద్ధానంద స్వామి పేరిట రాసిన 'అసలు మహాత్ముడు' పుస్తకాన్ని మంత్రి దత్తాత్రేయ ఆవిష్కరించారు. అంతకు ముందు యజ్ఞం, శ్రావణి ఉపాకర్మ, యజ్ఞ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ పొత్తూరి వెంకటేశ్వర్లు, ఆర్య ప్రతినిధి సభ ఉపాధ్యక్షుడు టీవీ నారాయణ, ఆర్య సమాజ్ అధ్యక్షుడు మామిడి శ్రీనివాస్, మంత్రి ఎం.వెంకటేశ్వర్లు, కంది విశ్వనాథం, సుక్క క్రిష్ణ పాల్గొన్నారు.

## పేట ఉపాధ్యాయురాలికి...

# జాతీయ అవార్డు

- సెప్టెంబర్ 5న రాష్ట్రపతి చేతుల మీదుగా
- సామాజిక కార్యక్రమాలతో ముందుకు
- పురస్కారం ఊహించలేదు: నాగమ్మ

నారాయణపేట: విద్యతోపాటు సామాజిక, సేవా కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తున్న ఉపాధ్యాయురాలు నాగమ్మ జాతీయస్థాయి అవార్డుకు ఎంపిక య్యారు.. సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ విద్యార్థులను అధికంగా ప్రోత్సహిస్తుండటంతో ఆమెకు ఈ అవార్డు లభించింది. 2015-16 విద్యా సంవత్సరానికి అవార్డుకు ఎంపికైన నాగమ్మకు ఢిల్లీలో రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతులమీదుగా సెప్టెంబర్ 5న జరిగే ఉపాధ్యాయ దినోత్సవం రోజు ఈ అవార్డును ప్రదానం చేస్తారు. అవార్డుతో పాటు రూ.50 వేల నగదు, ప్రశంసా పత్రం, మెడల్ అందుకోనున్నారు.

**కుటుంబ నేపథ్యం :**

పేటకు చెందిన అన్నప్ప, గౌరమ్మ దంపతులకు ఆరుగురు సంతానం ఉన్నారు. నలుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరిలో రెండో కుమార్తె అయిన నాగమ్మ ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నారు. స్థానిక దయానంద విద్యామందిర్ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. తల్లిదండ్రులు వ్యవసాయదారులు. నాగమ్మది మధ్యతరగతి కుటుంబం. తాను ఎదుర్కొన్న కష్టాలు ఇతరులకు రావద్దనే ఆమె తపన పడేవారు. ఉన్నతవిద్యలో ప్రతి ఒక్కరు రాణించాలని విద్యారంగాన్ని ప్రోత్సహించేందుకు పూనుకున్నారు. విశ్వవ్యాప్తి నుంచి డీపీఎం పాఠశాలకే అంకితమై ఎనలేని సేవ చేస్తున్నారు.

**1978 నుంచి ఉపాధ్యాయురాలిగా :**

స్థానిక దయానంద విద్యామందిర్ పాఠశాలలో 1978 నుంచి నాగమ్మ ఉపాధ్యాయురాలిగా ప్రారంభించారు. 1984- 87వరకు ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఊట్కూర్ మండలం పల్లెంపల్లి, ధన్వాడ బాలికల ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తించారు. మధ్యలో ఉద్యోగాన్ని వదిలి మళ్లీ డీపీఎంలో చేరి 1987నుంచి ఎయిడెడ్ ఉపాధ్యాయురాలిగా కొనసాగుతూ వస్తున్నారు.

**విద్యాభ్యాసం:**

1982లో టీటీసీ, 1987లో బీఏ పూర్తిచేశారు. 1992లో బీఈడీ, 2000లో ఎం.ఏ పొలిటికల్ సైన్స్ పూర్తిచేశారు. సెకండరీగ్రేడ్ టీచర్‌గా ప్రస్తుతం పాఠశాలలో కొనసాగుతున్నారు.

**సామాజికసేవలో:**

అక్షరాస్యత అభివృద్ధితో పాటు మొక్కలు పెంపు పర్యావరణ పరిరక్షణ, విద్యార్థులకు వైద్యశిబిరాలు, ఆటల పోటీలు, రంగవల్లికల పోటీలు, బాలకార్మికుల నిర్మూలన, గోహత్య నిషేధం, వరద బాధితులకు అన్నప్రదానం సభనుంచి దుస్తుల సేకరణ, పంపిణీ, క్విజ్ పోటీలు, సైన్స్‌ఫేర్ తదితర సామాజికసేవల్లో నాగమ్మ ముందుకు సాగుతున్నారు.



అప్పటి ఉప ముఖ్యమంత్రి దామోదర్ నర్సింహా చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డును అందుకుంటున్న నాగమ్మ



జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డును అప్పటి మంత్రి డీకేఅరుణ చేతుల మీదుగా అందుకుంటున్న నాగమ్మ

## అవార్డు రావడం ఆనందంగా ఉంది: నాగమ్మ



● నాగమ్మ

జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ అవార్డు వస్తుందని ఊహించలేదు. విద్యతోనే దేశాభివృద్ధి అనే లక్ష్యంతో విద్యను అభ్యసించే వారికి చేయూత నందిస్తూ విద్యను బోధిస్తున్నాను. తనుబోధించిన విద్యార్థులు నేడు ఎదిగి దేశ, విదేశాల్లో రాణించడం హర్షించదగ్గ విషయం. విద్యతో పాటు విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు కృషిచేస్తున్నాను. జాతీయస్థాయి అవార్డు రావడంతో తనపై మరింత బాధ్యత పెరిగింది. విద్యార్థులను ఉత్తమ ప్రయోజకులుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ముందుకు సాగుతూ సామాజిక సేవ కార్యక్రమాలు విస్తృత పరుస్తాం.

**గతంలో పొందిన అవార్డులు:**

- 2009-10లో ఇంటర్ నేషనల్ లయన్స్‌క్లబ్ జిల్లా 324 నుంచి ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డును హైదరాబాద్‌లో నాగపతిశర్మ చేతుల మీదుగా అందుకున్నారు.
- 2011-12 విద్యాసంవత్సరానికి గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును మంత్రి డీకే అరుణచేతుల మీదుగా అందుకున్నారు.
- 2012- 13 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డును హైదరాబాద్‌లో అప్పటి ఉప ముఖ్యమంత్రి దామోదర రాజ నర్సింహా చేతులమీదుగా అందుకుంది.
- 2013- 14 సంవత్సరానికి గాను ఇందిరాగాంధీ సంయుక్త సంస్థ ప్రాయోజిత గోల్డ్ మెడల్ అవార్డును అంతర్జాతీయ ఐక్యరాజ్య సమితి మానవహక్కుల కమిటీ మాజీ అధ్యక్షుడు జస్టిస్ టీపీ భగత్, మాజీ ఎన్నికల అధికారి కృష్ణమూర్తి చేతులమీదుగా ఢిల్లీలోని కృష్ణ విజ్ఞాన్ భవన్‌లో అవార్డును అందుకుంది.
- 2013లో సర్వేపల్లి రాధాకృష్ణ వాలంటీర్ ఆర్గనైజేషన్ వారిచే రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డును అందుకుంది.
- ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాల్లో తన సేవలకు అందించిన ప్రశంసాపత్రాలు, అవార్డులను అందుకున్నారు.

● జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా నాగమ్మ ఎంపిక

# బోధన వినూత్నం..

# ప్రతిభకు పురస్కారం

● ఫలితాలు, ప్రదర్శనల్లో సత్తాచాటుతున్న డీపీఎం విద్యార్థులు

నారాయణపేటకు చెందిన గౌరమ్మ, అబ్బప్ప దంపతుల కుమార్తె నాగమ్మ. పేటలోని వైదిక, బాలికల ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసింది. ఇంటర్మీడియట్ చదువుతుండగా 1978 సంవత్సరంలో 20 మంది విద్యార్థులు, ఉపాధ్యాయురాలిగా నాగమ్మతో దయానంద విద్యామందిర్ పాఠశాలను స్థాపించారు. ఓ వైపు ఉన్నత విద్యనభ్యసిస్తూనే.. మరోవైపు విద్యార్థులను చదువులో తీర్చిదిద్దారు. 1985లో డీపీఎం పాఠశాల ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలగా ఎంపికైంది.



అప్పటి ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు అందుకుంటున్న నాగమ్మ

## జిల్లాతో నుంచి జాతీయస్థాయికి..

జిల్లా, రాష్ట్ర జాతీయస్థాయిలో పాఠశాల విద్యార్థులు ఎన్నో బహుమతులను సాధించారు. వ్యాసరచన, ఉపన్యాస, క్రీడా పోటీల్లో సైతం లెక్కనేనన్ని బహుమతులు గెల్చుకున్నారు. వీటన్నింటిని సాధించడంలో పాఠశాలకు చెందిన ఎస్జీటీ ఉపాధ్యాయురాలు నాగమ్మ మార్గదర్శకులుగా పనిచేశారు. ఆమె సేవలను గుర్తించిన ప్రభుత్వం 2011లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికచేసింది. అప్పటి జిల్లా మంత్రి డీకే అరుణ చేతుల మీదుగా నాగమ్మకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందచేశారు.

● 2012లో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు ఆమెను వరించింది. అప్పటి ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

● 2014లో అంతర్జాతీయ ఇందిరాగాంధీ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిటీ మాజీ అధ్యక్షుడు, కమిటీ చైర్మన్ పీఎస్ భగవతి చేతుల మీదుగా అవార్డును అందుకొన్నారు.

● లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా నాగమ్మ ఎంపికై మాజీ నాగభూషణమ్మ చేత అవార్డును పొందారు.

● ప్రభుత్వం బుధవారం ప్రకటించిన జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో రాష్ట్రంలోని ఏడుగురిలో నారాయణపేట ప్రభుత్వ ఎయిడెడ్ దయానంద విద్యా మందిర్ ఉన్నత పాఠశాలలో ఎస్జీటీ ఉపాధ్యాయురాలు నాగమ్మ ఉండటం గమనార్హం.

ఫలితాల్లో సత్తాచాటడం.. వైజ్ఞానిక ప్రదర్శనలతో నైపుణ్యాన్ని బయటపెట్టడం.. సాంస్కృతిక కార్యక్రమాలతో ఔరా అనిపించడం.. ఇదీ దయానంద విద్యా మందిర్ విద్యార్థుల ప్రతిభ.. వీరి వెనకుండి, వెన్నుతట్టి ప్రోత్సహిస్తూ అన్నీ తానై పాఠశాలను ముందు వరుసలో నిలబెడుతూ అవార్డులు అందుకుంటున్న డీపీఎం ఉపాధ్యాయురాలు నాగమ్మ బుధవారం జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైంది.. వృత్తిలో ముప్పై ఏళ్లుగా విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తూ ఎన్నో ప్రశంసలు అందుకున్నారు. ఆమెపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..

\- న్యూస్‌టుడే, నారాయణపేట గ్రామీణం

● 2011లో డీపీఎం పాఠశాల విద్యార్థుల ఆటోమేటిక్ రైల్వేగేట్ ప్రదర్శనకు జిల్లా, రాష్ట్రస్థాయిలో బహుమతులు

● 2012-13లో కాలుష్య రహిత వాహక నౌకయాన వైజ్ఞానిక ప్రదర్శనకు జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి

● 2014లో చెన్నైలో జరిగిన దక్షిణ భారత దేశ స్థాయిలో ప్రదర్శనలో మురుగు నీటితో విద్యుదుత్పత్తి ప్రదర్శన

● 2015లో ఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి ప్రదర్శనలో సెల్‌ఫోన్‌తో దొంగలను పట్టుకోవడం ప్రదర్శనకు పలువురు ప్రశంసలు అందుకున్నారు. వీటితోపాటు వివిధ డివిజన్, జిల్లాస్థాయి ప్రదర్శనల్లో పాఠశాల బహుమతులు గెలుచుకుంది.

## అందరి సహకారంతోనే..



నా సొంతంగా విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నా.. యాజమాన్యం సహకారంతో ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తున్నా. జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం ఆనందంగా ఉంది. ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నప్పటి నుంచి విద్యార్థులకు ఎలా చెబితే వింటారో.. చదువుపై శ్రద్ధ ఎలా కనబరుస్తారో పరిశీలిస్తూనే ఆటపాటలతో విద్యాబోధన చేశాం. పాఠశాలలో చదివిన విద్యార్థులు దేశ, విదేశాల్లో మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. సమయం లభించినప్పుడు కుటుంబ సభ్యులతో పాఠశాలకు వచ్చి పరిచయం చేయడం మరింత ఆనందాన్నిస్తుంది.

\- నాగమ్మ, ఉపాధ్యాయురాలు, నారాయణపేట




# श्रावणी मास में बृहद यज्ञों का आयोजन कर

# पौधा लगाएं

**घर-घर में यज्ञ के आयोजन के साथ पौधा लगाने को प्रेरित करें**

**पेड़-पौधे जीवन का महत्वपूर्ण अंग है शुद्ध वायु और वर्षा के लिए महायज्ञों के साथ पेड़ लगाए**

समस्त आर्य समाजों के पदाधिकारियों, गुरुकुलों के संचालकों, शिक्षण संस्थाओं तथा युवा संगठनों से अधिक से अधिक वृक्ष लगाने का आह्वान किया

**ఆర్యసమాజ్ నారాయణపేట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న దయానంద విద్యామందిర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని సుశ్రీ నాగమ్మ గారికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించినది. 5వ సెప్టెంబరు 2015 నాడు ఢిల్లీలో రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతులమీదుగా ఈ గౌరవాన్ని రూ॥ 50,000/- నగదుతో బాటు అందుకోబోతున్నారు**



Date of Publication 2nd & 17th of every Month, Date of posting 3rd and 18th of every month
आर्य जीवन 03-09s-2015 Registered-Reg. No. HD/783/2015-17 RNI.No.52990/93

# ఆర్య జీవన్

హిందీ-తెలుగు ద్విభాషా పక్ష పత్రిక
ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ, D.No. 4-2-15
మహర్షి దయానంద మార్గము సుల్తాన్ బజార్, హైదరాబాద్-95,
Arya Pratinidhi Sabha AP-Telangana, Sultan Bazar, Hyderabad -95
Phone No. 040-24753827, 66758707, Fax: 040-24557946
సంపాదకులు - విఠల్‌రావు ఆర్య ప్రధాన్ సభ

## सभा के नए प्रकाशन







**A book on Swami Shradhanand ji and political analysis of the then time Price Rs. 150/- per copy but it is available on concessional rate. only for Rs. 100/- per copy from Arya Pratinidhi Sabha Office,Sultan Bazar, Hyderabad**




सन्ध्या अग्नि होत्र विधि पुस्तक का हिन्दी और तेलुगु में अलग-अलग डबल कलर में सभा ने प्रकाशित करवाया हैं। हिन्दी रू. 120/-में 10 प्रति और तेलुगु पुस्तक रू. 100/- में 10 प्रति सभा कार्यालय से प्राप्त की जा सकती । अधिक संख्या में मंगवाकर याज्ञिक प्रक्रिया को व्याप्त करने में अपनी भागीदारी निभाएं । आर्य प्रतिनिधि सभा, आ.प्र.-तेलंगाना, सुल्तान बाजार, हैदराबाद । सभा के अगले प्रकाशन : संस्कार विधि हिन्दी और तेलुगु में विवरण सहित तुरन्त प्रकाशत की जा रही है । लागत मूल्य पर पाठकोंके समक्ष उपस्थित की जाएगी । अभी से मंगवाने वालों के लिए मूल्य में 50 प्रतिशत छूट दी जाएगी ।




వైదిక పంచ మహాయజ్ఞ విధి (తెలుగులో) పునః ప్రచురణ రూ॥ 100/- లకు 10 పుస్తకాలు. ఇదే విధంగా హిందీలో కూడ డబుల్ కలర్‌లో వైదిక సంధ్యా అగ్నిహోత్ర విధి పుస్తకమును ప్రచురించడం జరిగినది. వేల రూ॥ 20/- కాని ఎక్కువ సంఖ్యలో తీసుకున్న వారికి రూ॥ 12/- చొప్పున ఇవ్వబడును. అధిక సంఖ్యలో తెప్పించుకుని వేదప్రచారానికి తోడ్పడగలరు.

THE VIEWS & THE NEWS PUBLISHED IN THIS ISSUE MAY NOT NECESSARILY BE AGREEABLE TO THE EDITOR
*Editor*: VithalRao Arya acharyavithal@gmail.com
సంపాదకులు : విఠల్‌రావు ఆర్య, ప్రధాన్, ఆర్యప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ సుల్తాన్‌బజార్, హైదరాబాదు-95 Ph.No. 24753827,Email : acharyavithal@gmail.com
संपादकः श्री विट्ठल राव आर्य प्रधान सभा ने सभा की ओर से आकृति प्रेस चिक्कडपल्ली में मुद्रित करवा कर प्रकाशित किया।
प्रकाशकः आर्य प्रतिनिधि सभा आं.प्र.-तेलंगाना सुल्तान बाज़ार, हैदराबाद तेलंगाना-९५